క్లుప్తంగా

వీసీ తీరును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ వీసీ ప్రొ.రవీందర్ వివిధ అంశాలపై అనుసరిస్తున్న తీరు పట్ల అ ధ్యాపకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. శుక్రవారం క్యాంపస్‌లోని సైన్స్ కాలేజీలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) సర్వసభ్య సమావేశంలో వీసీ విధానాలను తూర్పా రాబట్టారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్), పీఆర్‌సీ బకాయిలు, ఇటీవల జరిగిన సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అవకతవకలు, ఓయూ భూ ముల కబ్జా తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ప్రవేశ పెట్టిన తీర్మానాలను అధ్యాపకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆందోళన ద్వారా వీసీ ప్రొ.రవీందర్ నియంతృత్వ ధోరణులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

యూఎంఎస్ ఆధునీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అనుబంధ కాలేజీల ఆన్‌లైన్ గుర్తింపు కొనసాగుతున్న యూఎంఎస్ విధానాన్ని ఆధునీకరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణలు ఆన్‌లైన్ అఫిలియేషన్ ప్రక్రియను ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రక్రియ ద్వారా సులువుగా అనుబంధ కాలేజీ గుర్తింపు వ్యక్తుల ప్రమేయం లేకుండా పూర్తవుతుందన్నారు.

ఘనంగా జాతీయ పోషణ దినోత్సవం



పోషణ దినోత్సవంలో ప్రతిజ్ఞ చేస్తున్న సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు

మూసాపేట: మూసాపేటలోని హరిజనవాడ అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం జాతీయ పోషణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, సంగీత, షబ్బా, హెల్పర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, గవర్నర్‌కు కృతజ్ఞతలు



పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో యూనియన్ నాయకులు ఆర్టీసీ విలీన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షుడు నపారి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకున్న నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిన విలీన బిల్లుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదం తెలుపటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, మల్లారెడ్డి రాజ్‌కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా ఆల్విన్‌కాలనీని తీర్చిదిద్దుతా



రాజీవ్‌గాంధీనగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు. రోడ్డు లెవెలింగ్ చూసుకొని వర్షపు నీరు నిలవకుండా, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికతో నిర్మించాలన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో జాన్, సీహెచ్. భాస్కర్, మౌలానా, ఇంతియాజ్, ధనుంజయ్, మెహబూబ్, సుబ్బారావు, సురేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్

మూసాపేటలోని బాలికల పాఠశాలలో శుక్రవారం టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మూసాపేట బాలిక పాఠశాల, కూకట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌హైస్కూల్, శంషీగూడ పాఠశాల, హైదర్‌నగర్ ప్రాంతాల్లో పరీక్ష జరిగింది. ఉదయం, మధ్యాహ్నం పరీక్షలు ఉండటంతో పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. – మూసాపేట





పరీక్ష హాల్లోకి వెళ్లేందుకు బారులు తీరిన టెట్ అభ్యర్థులు



పరీక్షా కేంద్రం వద్ద చివరిసారిగా పుస్తకం చూసుకుంటున్న టెట్ అభ్యర్థిని



తల్లి పరీక్షకి వెళ్లడంతో పిల్లలకు టిఫిన్ తినిపిస్తున్న తండ్రి



హాల్‌టికెట్ నంబర్ చూసుకుంటున్న అభ్యర్థులు



తనిఖీ చేసి లోపలికి పంపిస్తున్న అధికారులు

అర్హులందరికీ డబుల్ ఇళ్లు ఇస్తాం

- పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- పింఛన్లకు దరఖాస్తుదారులకు వచ్చే ఏడాది మార్చి నుంచి ఇస్తామని వెల్లడి



పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు



వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం సన్మానిస్తున్న ఆలయం కమిటీ సభ్యులు



పాదయాత్రలో ఎమ్మెల్యేకు సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేస్తున్న స్థానికులు

మూసాపేట: డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 500 మంది లబ్ధిదారులకు నేడు ఇళ్లు అందిస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావుతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఆంజనేయనగర్, పవన్ నగర్, హబీబ్‌నగర్, సేవాలాల్ నగర్, రాఘవేంద్ర కాలనీ, కైత్లాపూర్, శ్రీరాంనగర్ కాలనీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం ప్రాంతంలో, అంబేడ్కర్‌నగర్ ప్రజా సమస్యలపై ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడుగడుగునా ప్రజలు ఎమ్మెల్యేకు నీరాజనం పలికారు.

పాదయాత్రలో ఎమ్మెల్యేకు ప్రజల వినతులు..

- కాలనీలు, బస్తీల్లో సమస్యలను పరిష్కరించినప్పటికీ మరికొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.
- డబుల్ బెడ్రూమ్, పింఛన్ల కోసం స్థానికులు ఆయనకు విన్నవించుకున్నారు.
- వికలాంగుల కాలనీలో నిర్మించి ఇచ్చిన ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటికి మరమ్మతులు చేయిస్తానన్నారు.
- తన సొంత నిధులతో వికలాంగుల ఇళ్ల పునర్నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు.
- డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విడతల వారీగా అర్హులకు ఇళ్లు ఇస్తామని తెలిపారు.
- బాలాజీనగర్ డివిజన్‌లోని పాఠశాలల్లో విద్యార్థులకు బ్యాగ్ కిట్లను పంపిణీ చేశారు.
- పాదయాత్రలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి నెల నుంచి అందేలా కృషి చేస్తానని అన్నారు.
- అంబేద్కర్ నగర్‌లో నూతన కోర్టు నిర్మాణం వద్ద రోడ్డు కావాలని న్యాయవాదులు కోరగా రోడ్డు నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆయా అధికారులకు సూచించారు.
- నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు కేపీహెచ్‌బీకాలనీ రోడ్ నం.1 నుంచి పాదయాత్ర

బాలాజీనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావుతో కలసి శనివారం పలు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్‌నం.1 మహాత్మాగాంధీ విగ్రహం నుంచి ప్రారంభించి రోడ్ నం. 2 నుంచి 5 రోడ్లలో పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓటు శాతం పెంచేందుకు జేఎన్‌టీయూలో సెమినార్

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓట్ల శాతం పెంచే ఉద్దేశంతో సెమినార్‌ను శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాంకేతికతను వినియోగించుకొని వివిధ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు వీడియో పోటీని నిర్వహించారు. ఈ సెమినార్‌లో జేఎన్‌టీయూ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతిక అంశాల పట్ల అవగాహన ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులు వారి ఆలోచనలకు తగిన విధంగా వీడియోలు తయారు చేశారు. 18ఏళ్లు నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని రకాల మాధ్యమాల్లో విరివిగా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ విద్యార్థులపై ఉందని ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొ. డా. సైదా నాయక్ పేర్కొన్నారు.

- ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవ సామాజిక బాధ్యతలు విద్యార్థి దశలో అలవాటు చేసుకొని ఉత్తమ సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఛాయా చిత్రాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. డా. కె. శ్రీనివాస్ రెడ్డి, డా. ఎం.ఆంజనేయులు, డా. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సొంత నిధులతో పోస్టల్ పథకాలు

వడ్డేపల్లి రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో వీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోస్టల్ ఖాతాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన పథకం ఖాతాలను వడ్డేపల్లి రాజేశ్వరరావు తన సొంత నిధులతో తెరిపిస్తున్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పదేళ్ల లోపు ఆడపిల్లలను ఈ పథకంలో చేర్పించవచ్చన్నారు. బాలుర కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ ద్వారా ప్రజలకు ప్రమాద బీమాకి దరఖాస్తు చేయిస్తున్నారు.

- ఈ సందర్భంగా ఖాతాలు తెరిపించిన వడ్డేపల్లి రాజేశ్వరరావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సిబ్బంది కోరారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, కూకట్‌పల్లి ఎస్‌పీఎం హరి చందర్, తపాల శాఖ సిబ్బంది, డివిజన్ అధ్యక్షుడు విజయ్, సీనియర్ నాయకులు పులిగొళ్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అంకిత్‌సింగ్, శ్రవణ్, మహదేవ్, రాజ్‌కుమార్, సాయిచంద్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



ప్రజలకు పోస్టల్ ఖాతాలను తెరిపిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

- ఎమ్మెల్యే కావాలనే మాపై కేసులు పెట్టారు
- ఎన్నికల్లో ఆయనను ప్రజలే ఓడిస్తారు
- మాజీ కార్పొరేటర్ కావ్యరెడ్డి



కోర్టుకు హాజరైన బీజేపీ మాజీ కార్పొరేటర్ కావ్యరెడ్డి, బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: జీహెచ్ఎంసీ 2020వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి, సాయినాథ్ రెడ్డి, బండి సుధా, సులోచన, రవినాథ్, సుభాష్ నాయుడు, వినోద్‌కుమార్ రెడ్డి, సుబ్బారావులపైన కూకట్‌పల్లి అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీహెచ్‌బీ పోలీసులతో అక్రమ కేసులు పెట్టించారన్నారు. ఆ కేసుకు సంబంధించి శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. మీరు పెట్టిన అక్రమ కేసులపై న్యాయస్థానంలో తేల్చుకుంటామని తెలిపారు. అంతిమ విజయం న్యాయానిదేనని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యేకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఓడిస్తారని అన్నారు.

ఘనంగా ది చెన్నై సిల్క్స్ వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకల్లో వినియోగదారులతో యాజమాన్యం, సిబ్బంది

మూసాపేట: కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ది చెన్నై సిల్క్స్ 7వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి బ్రాండెడ్ 999 రూపాయల కొనుగోలుపై బహుమతి అందజేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మేనేజింగ్ డైరెక్టర్ పీకే ఆర్ముగం విచ్చేశారు. ఈ సందర్భంగా బసవతారకం కేన్సర్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం, ఆల్విన్‌కాలనీలోని రాజరాజేశ్వరి ఆశ్రమంలో బెడ్ షీట్‌లు, టవల్స్ పంపిణీ చేశారు. ఏజీఎం మహేష్ మాట్లాడుతూ.. దసరా, దీపావళికి సరికొత్త డిజైన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మేనేజర్‌లు త్యాగరాజన్, జోసెఫ్ స్టాలిన్, శరవణన్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓయూను సందర్శించిన థాయ్‌లాండ్ వర్సిటీ బృందం

ఉస్మానియా యూనివర్సిటీ: థాయ్‌లాండ్‌లోని ఉబాన్ రట్చతని ప్రభుత్వ యూనివర్సిటీకి (యూబీయూ) చెందిన 12 మంది ప్రతినిధుల బృందం శుక్రవారం ఓయూను సందర్శించారు. వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇతర అధికారులతో సమావేశమైన ఓయూలో కొనసాగుతున్న కోర్సుల వివరాలు, పాలన తీరు, పరిశోధనలు, విధి విధానాలు, విదేశీ విద్యార్థుల సౌకర్యాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలలో రెండు వర్సిటీలు కలిసి పని చేసేందుకు యూబీయూ అధ్యక్షులు డాక్టర్ చుతినమ్ ప్రసిత్ అంగీకరించినట్లు ఓయూ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, సీడీఈ డైరెక్టర్ ప్రొ.జీబీ రెడ్డి, సైన్స్ డీన్ ప్రొ.కురుణసాగర్, ఫారెన్ రిలేషన్ డైరెక్టర్ ప్రొ.శివరామకృష్ణ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఘనంగా ఇంజినీర్స్ డే

బాలానగర్: జేఎన్‌టీయూలోని సివిల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ 56వ ఇంజనీర్స్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కట్టా నరసింహారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అయన మాట్లాడుతూ... మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప ఇంజినీర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య జీవిత చరిత్ర, ఆయన చేసిన ఇంజినీరింగ్ అద్భుతాలను ప్రదర్శించారు. ప్రొ. బి.దీన్‌కుమార్ ఇంజినీర్ డే ప్రాముఖ్యతను వివరించారు.

- 16 మంది మెరిట్ స్కాలర్‌షిప్‌లను స్పాన్సర్ చేసినందుకు టీఎంటీ ఆర్గనైజేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిపార్టుమెంట్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా టీఎంటీ రాజీవ్‌సింగ్ బిష్త్, ప్రొ. జీవీ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ కె.విజయకుమార్‌రెడ్డి, సీనియర్ ప్రొఫెసర్లు, టీచింగ్, నాన్ టీజింగ్ స్టాఫ్, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ సబిహా బేగం భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ శిథిలావస్థకు చేరి మురుగు నీరు రోడ్డుపైకి వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే స్పందించి ఆయన తక్షణమే నిధులు మంజూరు చేయించారని తెలిపారు. దీంతో పనులు ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ మూర్తి, నాయకులు మొగులయ్య, జాహేద్ షరీఫ్ బాబా, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం..

అల్లాపూర్ డివిజన్ మేరాజ్‌నగర్‌లో క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను కార్పొరేటర్ సబిహా బేగం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అందులో భాగంగా మేరాజ్‌నగర్‌లో క్రికెట్ కిట్లను పంపిణీ చేశామన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని అల్లాపూర్ డివిజన్‌ను మంచిపేరు తేవాలని క్రీడాకారులను కోరారు.



పర్వత్‌నగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరుల

నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై వేస్తే చర్యలు

- వ్యర్థాల తరలింపునకు టోల్‌ఫ్రీ నం. 18001 201159
- జీహెచ్ఎంసీ వాహనంలో తరలించడానికి మెట్రిక్ టన్నుకు రూ.420
- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి. మమత శుక్రవారం జోనల్ కార్యాలయంలో భవన నిర్మాణ, కూల్చిన వ్యర్థాల తొలగింపుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భవన నిర్మాణ, కూల్చిన వ్యర్థాలను రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ పడేయటంతో కోట్లాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని భవన నిర్మాణ వ్యర్థాలను సేకరించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. దీని కోసం టోల్ ఫ్రీ నం. 18001201159లో సంప్రదించాలన్నారు. మీ భవనం వద్ద నిర్మాణ వ్యర్థాలు జీహెచ్ఎంసీ వారి వాహనం ద్వారా సేకరించటానికి మెట్రిక్ టన్నుకు రూ.420గా నిర్ణయించామని తెలిపారు. దీని కోసం ఫోన్ నం.92810 85165లో సంప్రదించాలని కోరారు.

- కూకట్‌పల్లి జోన్‌లో పౌరులు పైన తెలిపిన విధంగా భవన నిర్మాణ, కూల్చిన వ్యర్థాలను సీఅండ్‌డీ వేస్ట్‌ను తొలగించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ నిర్మాణ వ్యర్థాలు వేస్తే ఆ వాహనాలను స్వాధీనం చేసుకొని భవన యజమానులపై, వాహన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మూసాపేట సర్కిల్– సీఅండ్‌డీ డంపింగ్ పాయింట్, కూకట్‌పల్లి సర్కిల్ – సిక్కు బస్తీ, ఎల్లమ్మబండ, కుత్బుల్లాపూర్ సర్కిల్ – మున్సిపల్ కార్యాలయం, గాజులరామారం సర్కిల్ – షాపూర్‌నగర్ రిజర్వాయర్ వద్ద, అల్వాల్ సర్కిల్ – గ్రీన్ ఫీల్డ్స్ కాలనీల్లో నిర్మాణ వ్యర్థాలను తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, ఉమాదేవి, కృష్ణయ్య, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉప కమిషనర్లు పాల్గొన్నారు.



నిర్మాణ వ్యర్థాల తరలింపుపై సమీక్ష మాట్లాడుతున్న జెడ్‌సీ మమత